# పరిచయం

# (కీర్తన. 5:3)

"యెహోవా, ఉదయమున నా కంఠస్వరము నీకు వినబడును ఉదయమున నా ప్రార్థన నీ సన్నిధిని సిద్ధము చేసి కాచియుందును" (కీర్తన. 5:3).

1978లో నా జీవితము, నా పరిచర్య ఒక క్యాసెట్ టేపువలన సంపూర్ణంగా మార్చబడింది. దేవునితో ఆత్మ సంబంధమైన బాంధవ్యాన్ని గూర్చి ఆత్మ సంబంధియైన ఒక శూరుడు ప్రసంగిస్తున్నాడు. అరవై సంవత్సరాలకంటె ఎక్కువ కాలం అతడు తన జీవితంలో ప్రతి దినపు మొదటి గంట దేవునికి సమర్పించేవాడు! వవ్! దేవునితో నా అనుదిన జీవితం కష్టంగా ఉండవచ్చు గాని, అది సింపుల్‌గానే ఉంటుంది. మనలో ఎందరికి ప్రతి దినపు "తొలి గంట" ఉంది? దానితో మనం ఏమి చేశాం? నాది "ఒక కప్పు కాఫీకిని, డల్లస్ ఉదయపు వార్తలకు యిచ్చాను." దేవునితో గాక ప్రతి దినం ప్రారంభించడానికి శ్రేష్ఠమైన మరి ఏ యితర మార్గముంది? ఇది నేను ముప్పై ఏండ్లగా చేస్తే ఎలాగుంటుంది? ఆత్మ సంబంధమైన శూరుడుగా ఉండడానికి వివేకం, విద్య, తలాంతు లేక అందమైన రూపు కలిగియుండడం కాదు. సమయం దొరికితే, మనమందరం ఆత్మ సంబంధమైన శూరులమై యుండవచ్చు! దేవునితో నీ దైనిక నడకలో ఎదుగుతూ ఉండు.

## సరళత్వం

దేవునితో దినాన్ని ఆరంభించడం ఎంతో సాధారణమైనది, జ్ఞానయుక్తమైనది. సమస్యల మీద మనం ఎక్కువగా "పని" చేస్తాం. స్వయం సహాయం మీద టేపులు వింటాం, పుస్తకాలు చదువుతాం. మనం సెమినార్లు రిట్రీటులు అనేవాటికి హాజరౌతాం. శ్రేష్ఠమైన తల్లిదండ్రులుగా భార్య భర్తలుగా ఎలా ఉండాలో మనం చదువుతాం. చింతించడాన్ని, వ్యర్థపరచడాన్ని, వ్యర్థమైన మాటలను ఎలా జయించాలో చదువుతాం. అలాటి మార్గాలు, సూత్రాలు, టెక్నిక్కులు వగైరాలతో అంతమౌతాయి, నిరాశలు సహజంగా మిగిలిపోతాయి. అయితే దేవునితో ఎందుకు నడువకూడదు? బైబిలు వ్యక్తులపైననే గాని ఉన్నత స్థితులపైన తన దృష్టిని నిలుపదు. దేవుడు నీకు కీడు చేయడు లేక నిన్ను ఆటంకపరచడు! నేను దేవునితో అనుదినం నడుచునప్పుడు, నా భార్య అనుకోకుండగనే మేలైన భర్తను పొందుతుంది, మా పిల్లలు శ్రేష్ఠమైన తండ్రిని పొందుతారు, నేను సేవ చేసే సంఘము శ్రేష్ఠమైన సువార్తికుని పొందుతుంది! సువార్త జనులను శ్రేష్ఠమైన వారినిగా చేస్తుంది. మనం ఆరాధించి, నడిచే దేవునివలె మనం కూడా రూపొందుతాం. ఆత్మ సంబంధమైన పని ఆత్మ సంబంధులైన ప్రజలవలననే చేయబడుతుంది.

నేను ఒక్క నిమిషం కూడా పరిపూర్ణుడనైయుండలేను, కాని ఒక్కొక్క రోజుగా నేను నమ్మకస్థుడనై యుండగలను (ప్రకటన 2:10). బాధనుండి ఎంతటి విముక్తి! నేను నమ్మకస్థుడనై ఉంటే మాత్రం ప్రభువు ఏ రోజున తిరిగి వస్తాడనేది సమస్య కానేరదు! ఇది మన సంఘ హాజరు యొక్క సమస్యను పరిష్కరిస్తుంది. దేవునితో నడిచే జనులు "సంఘ కార్యక్రమాలను ఎగురగొట్టరు." దేవుడు ఆదివారం ఎక్కడ ఉంటాడు? దేవునితో నడిచే జనులు ఆయన ఎక్కడ ఉంటాడో వారును అక్కడే ఉంటారు. ఈ భూనివాస జీవితానికి నిత్యజీవమే ఆధారమైయుంది.

> నాకు కావలసినదంతా ఈ రోజే–
> నేను చేపట్టగలిగిందంతా ఈ రోజే–
> నాకు కలిగియున్నదంతా ఈ రోజే.

జీవితం రెండే అడుగులు గలది (ఏ పరిధిలోనైనా అవే మేలుకరమైన వాటికి వర్తిస్తాయి). మొదటిది, ఆరంభించు. నీవు యిప్పుడే ఆరంభించాలి! రెండవది, ఆపకు! క్రైస్తవ్యం నడకచే ఆరంభించేదైయుంది. నీకు ఉన్న ఒకే ఒక జీవితంతో నీవేమి చేయబోతున్నావ్? దేవునితో నడిచే మనిషికంటెను నీవు శ్రేష్ఠంగా ఏమీ చేయలేవు. ప్రతి సెకండు దేవునితో గడుపుతున్నామని గ్రహించినప్పుడు, జీవించడమనేది మహా గొప్ప కార్యమైయుంటుంది. రహస్యం ఒకని భక్తి జీవితంలో ఉంది; ఒకని ఆత్మ సంబంధమైన జీవితానికి కొలపరిమాణం అతని భక్తి జీవితమే.

## ప్రసంగ శాస్త్ర రూపంగా మాట్లాడితే

ప్రసంగాలను (పాఠాలను) తయారు చేసేదే ప్రసంగ శాస్త్రం. "దేవునితో నా దైనిక నడక" అనే పాఠం యొక్క పేరును వివరించడానికి ఒక మార్గం దానిలోని ప్రతి మాటను వివరించడమై యుంటుంది.

(1) **"దేవుడు."** ఈ పేరులో "పెద్ద పదం" ఏది? దేవుడు! అంతం లేనివాడు, మారని వాడు, నిత్యుడు, పరిశుద్ధుడైన దేవుడు! సర్వాధిపతి, సృష్టించిన, పరిశుద్ధుడు, అతీతుడైన దేవుడు అనే దాని భావాన్నే మన సమాజం కోల్పోయింది. దేవుడు, దేవుడైయున్నాడు, నరమాత్రుడు దేవుడైయుండడు. దేవుని "దేవత్వాన్ని" గూర్చి ఆలోచించు. దేవుడు పరిపూర్ణుడు, నీతి స్వరూపుడు, న్యాయవంతుడు, కనికరంగలవాడు, సత్యవంతుడు. దేవుని కొరకు "పరిశుద్ధమైన ఆకలి" మనకు ఉండాలి. దేవుడు నరుని తన స్వరూపమందు చేశాడు (ఆది. 1:26, 27). మానవ స్వరూపంలో నేడు నరుడు దేవుని తిరిగి కనుగొన్నాడు. "దేవుని నేను అలా నమ్మలేకున్నాను" అని జనులు అంటున్నారు. దేవుడు ఎలాటివాడై యుండాలో తీర్మానించడానికి నరమాత్రుడు ఏపాటివాడు? "సృష్టికర్తను" విడిచి "సృష్టిని" పూజించే సమాజాన్ని పౌలు మందలించాడు (రోమా 1:16–32). నర స్వరూపంలో దేవుని సృజించేదానికంటే ఎక్కువ అవసరమైన మత భేదం వేరొకటి లేదనే చెప్పాలి! పది ఆజ్ఞలలో మొదటి గొప్ప ఆజ్ఞ: "నేను తప్ప వేరొక దేవుడు నీకుండ కూడదు" అనేదే (నిర్గమ. 20:3).

సమాజం నేడు హద్దులు దాటడానికి ఒకే చిన్న హేతువు – మనం దేవుని విసర్జించాం! సమస్తాన్ని చేపట్టడానికి కేంద్రమైనది మనకేదీ లేదు. అనుదినం దేవుడు ప్రసాదించే బహుమానమే. మన జీవితంలోని ప్రతి దినంలో దేవుడున్నాడు – పెద్ద తీర్మానాల్లో గాని, చిన్న సంగతులలో గాని. దేవునికి అతి పెద్దది కాని, ఆయనకు అతి చిన్నది కాని ఏదీ లేదు. మన సమాజం సత్యాన్ని తప్పు చోట్లలో వెదకుతుంది. అనుదినం దేవుని స్తుతించు, దేవుని సందేశాన్ని ఆలకించు, దేవునితో మాట్లాడు, దేవునితో జీవించు. వెదకడానికి ఆరంభించేది కనుగొనడానికే. ఏదో యొక దానిని కనుగొనడానికి మనం ఆరంభించేది ఎవరో ఒకరిచే కనుగొనబడడానికే. మన దైనిక నడకలో మనం క్రమ విధానం గుండా వెళ్లతాం.

> "నా జీవితంలో నాకు దేవుడు కావాలి."
> "నా జీవితంలో నేను దేవుని కోరుకుంటాను."
> "నా జీవితానికి నాకు దేవుడు తప్పక అవసరం!"

(2) **"నడక"** క్రైస్తవ్యమనేది నడకయే గాని మాటలాడడం కాదు. అనేకులు మాటలైతే మాటలాడతారు గాని నడక నడవరు. క్రైస్తవ్యం కేవలం మాటలాడడం కంటె అధికం కానట్టయితే, మనలో ఎక్కువ మంది పరలోకం వెళ్లేవారమే. అపొ. 17లో మార్సు కొండమీద ప్రజలు "ఏదో ఒక క్రొత్త సంగతి చెప్పుటయందును వినుటయందును మాత్రమే తమ కాలం గడిపేవారు" (21బి వ.). వారు సువార్తను నిరాకరించారు … పౌలును అపహసించారు. ఆత్మ సంబంధమైన స్థితి నడచుటతో కూడిందే గాని, మనోభావాలతో కూడింది కాదు. మనోభావాలకు బైబిలు శ్రద్ధను యివ్వలేదన్న సంగతిని నీవు గ్రహించావా? అనుదిన జీవితపు మధ్యను దేవుడు మనుష్యునితో నడుస్తాడు. **ఆహా ఏలాటి దేవుడు!** ఏలాటి జీవితమది!

విమానం నడిపించే పైలెట్లు నేలమీద పాఠశాలతో ఆరంభిస్తారు. మన హై–టెక్ ప్రపంచంలో, యిది యిప్పుడు కీలకమైనదైయుంది. ఏదియేలాగున్నా, ఒకడు స్టడీ చేసి, పరీక్షలు పాసవ్వవచ్చు. – వైమానిక యానంలో అధికారియే కావచ్చు – కాని అతడు విమానం నడిపేంతవరకు అతడు పైలెట్‌గా యోగ్యత గలవాడు కాదు. కేవలం నేలమీద పాఠశాలయే ఒకని వైమానికునిగా చేయదు. జీవితంలోని ప్రతి పరిధిలోను, ప్రతిది అభ్యాసం, అభ్యాసం, అభ్యాసం అనేదానికి దిగి వస్తుంది. ప్రార్థించడంవలన నీవు ప్రార్థించడం నేర్చుకుంటావు; నడవడం ద్వారా నీవు నడక నేర్చుకుంటావ్. "అప్పటికప్పుడు కలిగే ఆత్మ సంబంధమైన స్థితి" ఏదీ ఉండదు. బహు భక్తిగలవారిలా మాట్లాడే వారిని చుట్టూ చూస్తుంటే నాకు నరాలు గుంజుతూ ఉన్నాయి.

ఈ నడక చాల దూరం నడిచేది, తక్కువలో పోయేది కాదు. అది "పార్కులో నడిచే నడక" కాదు. అది తమాషా, తమాషా, తమాషా కాదు. ఎవడును నా కొరకు నా నడకను నడువలేడు – నా తల్లియే గాని, మా సువార్తికుడే గాని. సంపూర్ణంగా నా నడకకు నేనే బాధ్యుడను.

(3) **అనుదిన** జీవితమనేది నిరంతరంగా దైనికమైనదే. మానవ క్యాలండరులో – నిన్న, నేడు, రేపు అనే మూడు దినాలు మాత్రమే ఉన్నాయి. నిన్న గతించిపోయింది,

యిక దానిని మార్చలేం. రేపు అనేది ఎన్నడే రాకపోవచ్చు. నేను నేటితోనే అతికించబడ్డాను. దేవుడు నిన్నగాని రేపుగాని మనలను పిలువడు. ఆయన నేడే మనలను పిలుస్తాడు. నిన్న ఏమి సంభవించినా సరే, నేను నేడు నమ్మకంగా ఉండగలను. అలాగే, దేవుని నేటి కృప రేపటికి చాలదు! మన విశ్వాస్యతకు దేవుని కృప దైనికమైనది.

ప్రతిదినము తన సిలువను ఎత్తికొని నన్ను వెంబడింపవలెను అని ప్రభువు మనకు ఆదేశించాడు (లూకా 9:23). నేను దినదినమును చనిపోవుచున్నాను అని పౌలు అన్నాడు (1 కొరింథీ. 15:31). ఆది సంఘము అనుదినము సువార్త ప్రకటించింది: "ప్రతి దినము దేవాలయములోను ఇంటింటను మానక బోధించుచు, యేసే క్రీస్తని ప్రకటించు చుండిరి" (అపొ. 5:42). **అనుదినం!** మనం తింటాం, నిద్రిస్తాం, పని చేస్తాం మరియు అనుదినం జీవిస్తాం! ఏదియెలాగున్నా, అనుదినం సరిగా జీవించడమనేది బహు కష్టమైన విషయం. ఏదో ఒక ఫంక్షన్ (సందర్భం) కొరకు దుస్తులు ధరించడం సులభమే. మనమందరం గొప్ప దినాల్లో గొప్పగా ఉంటాం. మనం ఏదో యొక "పెద్ద పని" చేయాలను కుంటాం. దేవుడు కోరేదంతా మన దైనిక నడక. అప్పుడప్పుడు జరిగే "మత సంబంధమైన ఆవేశాలు" ఆశాభంగం చెందుతాయి. క్రైస్తవ్యం ఒక నడకయేగాని, ఈడ్చుకొనిపోయే బండ కాదు.

"*Carpe diem*" … "దినాన్ని పట్టుకో!" – "ఇది యెహోవా ఏర్పాటు చేసిన దినము. దీనియందు మనము ఉత్సహించి సంతోషించెదము" (కీర్తన. 118:24 చూడు). దాన్ని ఉపయోగించుకో. దాన్ని అనుభవించు. దానిలో ఎక్కువ గడించు. దినం వెంట దినం సరియైనది అవసరమైన దాన్ని కోరుకొనడంతో కూడియుంది. తన సహచరి పట్ల దైనిక గౌరవం ఆలోచనా విధానానికి ఎప్పుడో యిచ్చే బహుమానం సాటికాదు. దేవుని కడపటి ఉద్దేశం – మనలను "క్రీస్తులుగా" చేయడమే. దీనికై అనుదినం సమయం తీసికో, ప్రయాసపడు!

ఆత్మ సంబంధమైన నీ స్థితిమీద: "నీ నెమ్మదియైన కాలాన్ని చూసుకుని ఎప్పుడు అతిశయించకు" అనే ఒక కాగితాన్ని అంటించుకో. దేవునితోటి నడక వినయంగల వారినిగా చేస్తుంది. దేవునితో నీ నడక నిన్ను యితరులకంటె శ్రేష్ఠునిగా చేయదు (ఫిలిప్పీ. 2:3). అహంభావము, దేవునితో నడక అనే రెండును మిళితం కావు! మనస్సాక్షి పూర్వకంగా పరిశుద్ధుడెవడు పరిశుద్ధుడు కాడు. మన దైనిక నడక దేవుని మహిమకొరకు – మన కొరకు కాదు. నేడు అనేది ఎల్లప్పుడు యిక్కడే ఉంది; రేపు ఎన్నడు లేదు! "దేవా, నాలో, నాతో, నా ద్వారా, దయచేసి మీకు యిష్టమైనది జరిగించండి."

## వచ్చి, నాతో నడుపుము

"మనుష్యుడా, యేది ఉత్తమమో అది నీకు తెలియజేయబడియున్నది, న్యాయముగా నడుచుకొనుటయు, కనికరమును ప్రేమించుటయు, దీనమనస్సు కలిగి నీ దేవుని యెదుట ప్రవర్తించుటయు, ఇంతేగదా యెహోవా నిన్ను అడుగుచున్నాడు" (మీకా 6:8).